**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జూలై 20, 2017.**

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

## తుందుర్రు, దేవరపల్లిలో పోలీసుల దమనకాండను ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టండి

ప్రకాశం జిల్లా పర్చూరు మండలం దేవరపల్లిలో తమను సాగునుండి వెళ్ళగొట్టొద్దని కోరుతున్న దళితులను, పశ్చిమ గోదావరి జిల్లా తుందుర్రు ఆక్వా పార్కు నిర్మాణ స్థలంలోకి యంత్రాలను తీసుకురావద్దన్న స్థానికులను పోలీసులు నిర్బంధించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. బాధిత ప్రజానీకానికి మద్దతుగా నిలిచిన సిపిఐ(యం) నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడమేకాక పార్టీ కార్యాలయాలను పోలీసులు దిగ్బంధించడం అమానుషం. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గురు, శుక్ర వారాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

గ్రామాల్లోకి వందలాది మంది పోలీసులను మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ప్రజాతంత్ర శక్తులన్నీ ఐక్యంగా ప్రతిఘటించాలి. దళితులకు, స్థానిక ప్రజలకు మద్దతుగా నిలిచిన సిపిఐ(యం), వామపక్ష పార్టీలు, దళిత, ప్రజాసంఘాలపై నిర్బంధాన్ని నిరసించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించుకుని స్థానిక ప్రజల కోర్కె మేరకు తుందుర్రు ఆక్వా పార్కును తరలించడానికి, దేవరపల్లి దళితులను సాగులో ఉంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, నిర్బంధ వైఖరిని విడనాడాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి